బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

శివ్వంపేట, ఆగస్టు 5 : శివ్వంపేట మండలం గూడురు గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బేగరి నర్సయ్య తల్లి ఇటీవల మృతిచెందగా సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అధైర్య పడొద్దని, అండగా ఉంటానని బాధిత కుటుంబసభ్యులకు ధైర్యం కల్పించారు. పరామర్శించిన వారిలో తాజా మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మిశ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు యాదాగౌడ్, శ్రీశైలం యాదవ్, చంద్రశేఖర్, బేగరి సత్తయ్య, బేగరి బంగారయ్య, సాయిలు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డికి ఘన స్వాగతం

నిజాంపేట, ఆగస్టు 5: విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట సంతోశ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలు గొప్పవి

ప్రభుత్వ కళాశాలలో శ్రమదానంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, అధ్యాపకులు

రామాయంపేట, ఆగస్టు 5: స్వచ్ఛ, పచ్చదనంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు గొప్పవని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి అన్నారు. సోమవారం ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, పరిసరాలలో ముళ్లకంచెలు, పిచ్చిమొక్కలను శ్రమదానం చేసి తొలిగించారు. కో ఆర్డినేటర్ బాలాగౌడ్, అధ్యాపకులు బాలప్రకాశ్, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, బాబురావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న మాజీ సర్పంచ్ లంబ వెంకటమ్మ

తూప్రాన్, ఆగస్టు 5: మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబాలకు వెంకటాయపల్లి మాజీ సర్పంచ్ వెంకటమ్మ సోమవారం అందజేశారు. గొల్ల నాగులుకు రూ.60 వేలు, లంబ ఎల్లయ్యకు రూ.45 వేలు, తిగుళ్ల రమేశ్‌కు రూ.29,500, తిగుళ్ల కిష్టయ్యకు రూ.19,500ల చొప్పున మంజూరయ్యాయి. తిగుళ్ల రాజయ్య కుటుంబానికి ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి రూ.10 వేల ఆర్థిక సాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లంబ రమేశ్ ద్వారా అందజేశారు. నాయకులు గౌడ శ్రీనివాస్, దేవత ల్యాగయ్య, కొంసాని మల్లారెడ్డి, కొంసాని శ్రీనివాస్‌రెడ్డి, తిగుళ్ల కిష్టయ్య, లంబ వెంకటేశ్ ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

పెద్దశంకరంపేట, ఆగస్టు 5: ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో పెద్దశంకరంపేట మండలానికి చెందిన సుమారు 34 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రాయిని మధు, మాజీ ఎంపీపీ బాసాడ రాజు, పున్నయ్య, రఘుపతిరెడ్డి, రాములు, కుంట్ల సంగయ్య ఉన్నారు.

ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

చిన్నశంకరంపేట, ఆగస్టు 5: ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని ఎమ్మెల్యే రోహిత్‌రావు అన్నారు. సోమవారం చిన్నశంకరంపేటలోని సోమేశ్వరాలయంలో శివయ్యకు అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. కొర్విపల్లిలో దుర్గామాత అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. ఆయనతో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణ, పట్టణ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, రంగారావు, రామకిష్టారెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దశంకరంపేట, ఆగస్టు 5: రైతులు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రఫీ కున్నీసా అన్నారు. మండలంలోని కమలాపురం, టెంకటి గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులను సోమవారం పరిశీలించారు. కమలాపురంలో ఫాంపాండ్, టెంకటిలో పండ్ల తోట పనులను ఆమె పరిశీలించారు. ఆమె వెంట ఎంపీవో నవాజోద్దీన్, టీఎలు రమేశ్, స్వప్న, సుభాష్, యోహాన్ తదితరులున్నారు.

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

నర్సాపూర్, ఆగస్టు 5: విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి సూచించారు. సోమవారం నర్సాపూర్ సమీపంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో డ్రగ్స్ రహిత తెలంగాణలో భాగంగా డీఎస్పీ వెంకట్‌రెడ్డి, యాంటీ నార్కోటిక్స్ డీఎస్పీ పుష్పన్, యాంటీ నార్కోటిక్స్ హైదరాబాద్ ఇన్‌స్పెక్టర్ రాములు నాయక్, సీఐ జాన్‌రెడ్డి, ఎస్సై లింగం ఆధ్వర్యంలో డ్రగ్స్, సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కల్పించారు.

కొల్చారం: నగండ్లలో స్వచ్ఛదనం- పచ్చదనంలో పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్, డీఈవో రాధాకిషన్

మెదక్ మున్సిపాలిటీ: పిల్లికోటాల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

నిజాంపేటలో ర్యాలీ చేపట్టిన అధికారులు, ఆరోగ్య సిబ్బంది, పాఠశాల విద్యార్థులు

రామాయంపేట: అక్కన్నపేటలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రత్యేకాధికారి

స్వచ్ఛ.. పచ్చదనం విజయవంతం చేయాలి

- ప్రతి గ్రామంలోని ఇల్లు పచ్చగా ఉండాలి
- కలెక్టర్ రాహుల్ రాజ్
- ఊరూరా స్వచ్ఛ, పచ్చదనం
- ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛదనం-పచ్చదనం
- గ్రామగ్రామాన ర్యాలీలు

ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. సోమవారం టేక్మాల్, బొడ్మట్‌పల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. టేక్మాల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి తల్లిపాల వారోత్సవాలు, స్వచ్ఛ, పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బొడ్మట్‌పల్లిలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి మొక్క నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 9వ తేదీ వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో పారిశుధ్యం, వైద్య సేవలు, మంచినీటి ట్యాంకుల శుభ్రత, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం,జ్వర నియంత్రణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.సీజనల్ వ్యాధులు ప్రబలే కాలంలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం కల్పించాలని సూచించారు. వారంలో రెండు రోజులు డ్రైడేగా పాటించాలన్నారు. ఇంట్లోని పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ వస్తువుల్లో నిల్వ ఉన్న నీటిని తొలిగించాలనన్నారు. ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కింద నాటే మొక్కలు నర్సరీలో అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యుత్ లైన్లు, తాగు నీటి సరఫరా మొక్కలు నాటాలన్నారు. బొడ్మట్‌పల్లిలో జీరో విద్యుత్ బిల్లు, గ్యాస్ సబ్సిడీ దారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీపీవో యాదయ్య, ఎంపీడీవో రియాజోద్దిన్, తహసీల్దార్ కృష్ణ,క్రాంగ్రెస్ నాయకులు నిమ్మ రమేశ్, బీఆర్ఎస్ నాయకులు నాయికోటి భాస్కర్ పాల్గొన్నారు.

- అల్లాదుర్గం/ న్యూస్ నెట్‌వర్క్, మెదక్, ఆగస్టు 5

అల్లాదుర్గం: టేక్మాల్‌లో మురుగు కాల్వ పక్కన ఉన్న చెత్తను తొలిగిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

అల్లాదుర్గం: బొడ్మట్‌పల్లి పాథమిక పాఠశాలలో మొక్కను నాటి నీటిని పోస్తున్న కలెక్టర్

తూప్రాన్: జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ జ్యోతి, ఆర్డీవో జయ చంద్రారెడ్డి

నర్సాపూర్: కాగజ్‌మద్దూర్ గ్రామం ర్యాలీలో పాల్గొన్న ఏపీవో అంజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు

వెల్దుర్తి: హస్తాల్‌పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న ఎంపీడీవో ఉమాదేవి

మెదక్ రూరల్: మంబోజిపల్లిలో ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న గ్రామస్తులు

చిన్నశంకరంపేట: ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీవో దామోదర్

మూర్రుపాలే బిడ్డకు శ్రేయస్కరం

అల్లాదుర్గంలో గర్భిణులకు సామూహిక సీమంతం చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

నర్సాపూర్ మున్సిపాలిటీలో ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, విద్యార్థులు, సిబ్బంది

పాపన్నపేట: మల్లంపేట లో తల్లిపాల విశిష్టత గురించి మహిళలకు అవగాహన కల్పిస్తున్న టీచర్లు

- పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే పూర్తి ఆరోగ్యం
- ఘనంగా తల్లిపాలవారోత్సవాలు

నర్సాపూర్/పాపన్నపేట/కౌడిపల్లి/వెల్దుర్తి/అల్లాదుర్గం/చిన్నశంకరంపేట, ఆగస్టు 5: పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా ముర్రుపాలే పట్టాలని, అవే శ్రేయస్కరమని ప్రత్యేకాధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే పూర్తి ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం తల్లి పాలవారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి పాల విశిష్టత గురించి వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. చిన్న పిల్లలకు అన్నప్రాసన చేశారు. పుట్టిన బిడ్డకు అరగంటలోపు ముర్రుపాలు తాగిస్తే వారిలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతాడన్నారు. గర్భిణులు, బాలింతలు పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకుంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.

చిన్నశంకరంపేటలో మాట్లాడుతున్న ఐసీడీసీ సూపర్‌వైజర్ అంజమ్మ

కౌడిపల్లిలో గర్భిణులకు సీమంతాలు, చిన్న పిల్లలకు అన్నప్రాసన చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

స్వీపర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

శివ్వంపేట, ఆగస్టు 5: మండలంలోని గూడురు గ్రామంలో ఉన్న కేజీబీవీలో స్వీపర్ పోస్టు ఖాళీగా ఉన్నదని, దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మంజుల ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు మండలానికి చెందిన వారై, కనీసం 7వ తరగతి చదవి, 18 ఏండ్లు నిండిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫారం నింపి రెండు సెట్లు, ఒక ఆధార్‌కార్డు జిరాక్స్ అందజేయాలని తెలిపారు. ఈ నెల 8వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సొంత డబ్బులతో గ్రామ సమస్యలకు పరిష్కారం

నర్సాపూర్,ఆగస్టు 5: రెడ్డిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ అశోక్‌గౌడ్ సొంత డబ్బులతో గ్రామంలో సింగిల్ ఫేజ్ స్టాటర్‌ను, పాఠశాలలో మూత్రశాలలు ఏర్పాటుచేశారు. గ్రామస్తులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

వారంలో రెండు రోజులు సంత

నర్సాపూర్, ఆగస్టు 5: నర్సాపూర్ మున్సిపాలిటీలో శుక్రవారం నిర్వహించే సంత ఇక మంగళవారం కూడా నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తెలిపారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్ నుంచి పోస్టాఫీస్ వరకు ప్రతి మంగళవారం నిర్వహించాలని తీర్మానించినట్లు పేర్కొన్నారు.

రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలి

రామాయంపేట, ఆగస్టు 5: రామాయంపేటలోని హరిజన వాడలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని సోమవారం కలెక్టరేట్ ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌ను కలిసి హరిజన కాలనీవాసులు విన్నవించారు. రేషన్ దుకాణం పెట్టాలని తహసీల్దార్ ఆదేశించినా డీలర్లు జాప్యం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నిజాంపేట, ఆగస్టు 5: తిప్పనగుల్ల పంచాయతీ పరిధి షౌకత్‌పల్లి గ్రామానికి చెందిన మాలోత్ హేమ్లి అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న డా.మోహన్‌నాయక్ బాధిత కుటుంబసభ్యులను సోమవారం పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు
- 226 ఫిర్యాదులు స్వీకరణ

మెదక్, ఆగస్టు 5 (నమస్తే తెలంగాణ): సమస్యల పరిష్కారానికి ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణిలో 226 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజలు పెట్టుకున్న అర్జీల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు-30, ధరణి భూ సమస్యలు-50, పింఛన్లు-45, రుణమాఫీ-40, ఉపాధి-05, ఇతర సమస్యలు-56 దరఖాస్తులు అందాయి.

ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

మెదక్ అర్బన్, ఆగస్టు 5: సమస్యలు త్వరగా పరిష్కరించాలని అదనపు ఎస్పీ మహేందర్ సంబంధిత అధికారులు ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి పలువురి అర్జీదారుల ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజలు నిర్భయంగా ఎలాంటి పైరవీలు లేకుండా, స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని అదనపు ఎస్పీ సూచించారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు ఎస్పీ మహేందర్

ఖాతాదారులకు ఉత్తమ సేవలందించాలి: కలెక్టర్

మెదక్ అర్బన్, ఆగస్టు 5: ఖాతాదారులకు ఉత్తమ సేవలందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో కొత్తగ ఎస్బీఐ బ్రాంచ్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో నూతనంగా 19వ ఎస్బీఐ బ్రాంచ్‌ను కలెక్టరేట్‌ల్లో ప్రారంభించామన్నారు. ఆ బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని తెలిపారు కార్యక్రమంలో ఎస్బీఐ రీజనల్ మేనేజర్ అరుణ జ్యోతి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

రహీమ్ (ఫైల్)

చిన్నశంకరంపేట, ఆగస్టు 5: ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చిన్నశంకరంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సూరారంలో సోమవారం జరిగింది. ఎస్సై నారాయణ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మహ్మద్ రహీమ్(25) కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఏడాది కిందట ఫరిహాతో వివాహం జరిగింది. వారికి ఒక కుమారుడు ఉన్నాడు. ఆరు నెలలుగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఆదివారం భార్య దవాఖానకు వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

- హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని కుటుంబీకుల ఆరోపణ
- మెదక్- చేగుంట ప్రధాన రహదారిపై రాస్తారోకో

చిన్నశంకరంపేట, ఆగస్టు 5: కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన చిన్నశంకరంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మల్లుపల్లిలో ఆదివారం జరిగింది. ఎస్సై నారాయణ కథనం ప్రకారం.. మల్లుపల్లికి చెందిన కిరణ్(35) పన్నెండేండ్ల కిందట ప్రవళికను వివాహం చేసుకుని ఇల్లరికం వెళ్లాడు. వీరికి ఇద్దరు కుమారులున్నారు. కొంతకాలంగా కిరణ్ మద్యం సేవించి భార్య, అత్త మామలతో గొడవపడుతూ ఉండేవాడు. మూడు రోజుల క్రితం ప్రవళిక, కిరణ్‌ను మందలించింది. దీంతో మృతుడు తల్లి రాణి వద్దకు వెళ్లాడు. శనివారం అక్కడ నుంచి వెళ్లిన కిరణ్ ఇంటికి తిరిగి రాలేదు. ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లిన రైతులకు కిరణ్ డంపింగ్ యార్డులో ఉరేసుకుని కనిపించాడు. వారు పోలీసులకు సమాచారం ఇవ్వగా, మృతుడి తల్లి రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కిరణ్‌ను కొట్టి ఆత్మహత్యగా చిత్రీకరించారు

కిరణ్‌ను కొట్టి ఆత్మహత్యగా చిత్రీకరించారని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. సోమవారం చిన్నశంకరంపేటలో పోలీస్‌స్టేషన్ ఎదుట, మెదక్ చేగుంట ప్రధాన రహదారిపై కిరణ్ తల్లి, బంధువులు గంటకు పైగా రాస్తారోకో చేశారు. అత్త, మామ, భార్య వేధింపుల వల్లే కిరణ్ మృతిచెందాడని ఆరోపించారు. రాస్తారోకో చేయడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, బాధిత కుటుంబ సభ్యులను సముదాయించారు. విషయం తెలుసుకున్న రామాయంపేట సీఐ వెంకటరాజాగౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని కిరణ్ కుటుంబ సభ్యులకు నచ్చజెప్పారు. న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.

ఆందోళనకారులను సముదాయిస్తున్న ఎస్సై నారాయణ

రాస్తారోకో చేస్తున్న కుటుంబ సభ్యులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WATER PROOFING

★ Roof & Wall Crack Filling, Water Proofing Coatings, New & Old Bhathrooms Leakages, Water Tank & Sump Leakages, Rain Coat & Pest Control, Slab & Beems Injection Work, 10 years Waranty. Call: 9010425273, 8121425273.

NT-326124

WANTED

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.

NT-325783-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.